## నేరము శిక్ష

''శోభిత్ నిన్నొదిలి ఒక్క క్షణం కూడా వుండలేను...'' అంది మోనా శోభిత్ కౌగిలిలో కరిగిపోతూ...

''నాక్కూడా ఇలాగే వుండిపోవాలని వుంది....''మోనా గుండెలపై తల ఆన్చి అన్నాడు శోభిత్ ఖన్నా.

''నాక్కూడా అలాగే వుంది....కానీ...'' అంటూ ఆగింది మోనా.

''ఏంటి కానీ... మనిద్దరం ఒక్కటవ్వడంలో అడ్డేముంది?'' ఆమె కళ్లల్లోకి చూస్తూ ఆరాధనగా అడిగాడు శోభిత్.

''శోభిత్ దయచేసి నన్ను మరిచిపో... ఏ విధంగా చూసినా నేన్నీకు తగిన దాన్ని కాను....'' అంటున్న మోనా కళ్లల్లో కన్నీళ్లు చూసి చలించిపోయాడు శోభిత్.

# కాల్ సెంటర్

### ఆదిత్య

''నేనెవరో నా గతం ఏమిటో తెలిస్తే నువ్విలా మాట్లాడవు....''

''నీ గతంతో పనిలేదు. నాకు నీతో కలిసి జీవించడమే నే కోరుకుంటున్నాను....''

''ప్లీజ్...నన్ను మరిచిపో శోభిత్....'' అతని కౌగిలి నుంచి విడిపోతూ అంది మోనా.

''నేను పూజకు అనర్హమైన పుష్పాన్ని''

''చంద్రునికై వికసించే కమలం బురదలోనే పుడుతుంది. అంత మాత్రాన కమలం ఔన్నత్యం తగ్గుతుందంటావా?''

''అయితే నే చెప్పేది విని తట్టుకోగలవా?''

''నువ్వేం చెప్పినా నా నిర్ణయం మారదు..''

''అయితే విను..'' అంటూ చెప్పసాగింది మోనా.

* * *

వాచ్‌మెన్ రాంసింగ్ కునికి పాట్లు పడుతున్నాడు. సమయం తెల్లవారుజాము అయిదు గంటలవుతోంది. ఆ సమయంలో ఫ్లాట్ నెంబర్ 202లో హటాత్తుగా పొగలు రావడం కనిపించింది. దాంతో బాటే ఓ స్త్రీ ఆర్తనాదం కూడా భయంకరంగా వినిపించింది.

రాంసింగ్ గబగబా పైకి పరిగెత్తాడు. అదే సమయంలో అతనికి అభిముఖంగా మరో యువకుడు ఇంచు మించు ఢీ కొడుతూ పరిగెత్తడం కనిపించింది. ఫ్లాట్ నెం.202 తలుపు తెరిచి వుంది. ఫ్లాట్‌లో ప్రవేశించగానే బెడ్ రూమ్‌లో నుంచి పొగలు రావడం చూసాడు. ఓ స్త్రీ మంటల్లో దహనమవడం కనిపించింది. ఇంతలో ఫ్లాట్‌లో జనమంతా గుమిగూడారు. క్షణాల్లో ఫైరింజన్, పోలీసులు రంగ ప్రవేశం చేసారు.

ఎస్ఐ సురేష్ కులకర్ణి ఆ గదిలో దహనమయిన స్త్రీ శవం మోనాదిగా గుర్తించి శవాన్ని పోస్టుమార్టంకు గానూ సివిల్ హాస్పిటల్‌కు పంపించాడు. వాచ్ మెన్ రాంసింగ్ ఆ ఫ్లాట్ మోనాదిగా తెలియజేసాడు.

మోనా కాల్‌సెంటర్‌లో పనిచేస్తోందని, ఆమె పనిచేసే ఆఫీస్ అడ్రస్ ఏదో ఇచ్చాడు రాంసింగ్.

''అన్నట్లు చెప్పడం మరిచాను సార్.... మోనా ఫ్రెండ్ శోభిత్ కూడా ఇక్కడే ఉన్నాడు. ఈ ఉదయం కూడా నేనుపైకి వస్తుంటే నన్ను డాష్ కొట్టుకుంటూ శోభిత్ పరిగెత్తడం చూశాను'' అన్నాడు రాంసింగ్.

''అయితే శోభిత్ ఈ దారుణం చేసాడంటావ్?'' ప్రశ్నించాడు ఎస్ఐ కులకర్ణి.

ఇంతలో ఫ్లాట్‌ను శోధిస్తున్న ఓ కానిస్టేబుల్ అక్కడ దొరికిన కత్తిని ఎస్ఐకు చూపించాడు. దాన్ని జాగ్రత్త చేసి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు.

శోభిత్ అడ్రస్ సేకరించాడు.

మోనా హత్య గురించి పేపర్లో ప్రకటించారు.

* * *

రాంసింగ్ ఇచ్చిన 'జెన్‌ప్యాక్' కాల్ సెంటర్‌కు వెళ్లి మోనా గురించి విచారణ జరిపారు. ఆ పేరు గల వారెవ్వరూ ఆ సెంటర్‌లో లేరని చెప్పారు. ఆ విషయం విన్న వాళ్లందరూ ఆశ్చర్యపోయారు. ఆ మధ్యాహ్నానికి ఎస్ఐ సురేష్ కులకర్ణిని మోనా చెల్లెలు సోనా వచ్చి కలిసింది.

''తన అక్క హత్యకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని'' ఆమె ఎస్ఐని కోరింది.

''మా కుటుంబానికి అక్కయ్య సంపాదనే ఆధారం. అక్కయ్య మరణం మాకు తీరని లోటు. మేమంతా వీధిన పడ్డట్లే...'' అంటూ గొల్లుమంటూ ఏడవసాగింది.

''తప్పకుండా మోనాను చంపిన హంతకులకి శిక్షపడేలా చూస్తాను'' అంటూ హామీ ఇచ్చాడు ఎస్ఐ కులకర్ణి.

''మీ అక్కయ్య ఏం పనిచేసేది?'' అడిగాడు కులకర్ణి.

''వివరాలు నాకు తెలియవు కానీ తనేదో కాల్ సెంటర్లో పనిచేస్తున్నానని చెప్పేది. ఇప్పుడు మా తమ్ముడి స్కూల్ ఫీజు, నా కాలేజీ ఫీజు ఎలా సమకూర్చుకోవాలో అర్థం కావడం లేదు....'' అంటూ మరో సారి విచారంలో మునిగిపోయింది సోనా.

మోనా నివాసముంటున్న ఫ్లాట్ ఖరీదైన ఫ్లాట్. దాని నెలసరి అద్దె నలభైవేలు. అంత అద్దె చెల్లించాలంటే నెల ఆదాయం కనీసం రెండు లక్షల పై చిలుకు వుండి తీరాలి. ఫ్లాట్ ఓనర్‌ని విచారిస్తే ఆ ఫ్లాట్ అద్దె గ్రాండ్ హోటల్ ప్రొప్రయిటర్ కేడియా చెల్లిస్తున్నాడని చెప్పారు. అయితే మోనాకు, కేడియాకు ఏదో సంబంధం వుందనిపించింది. అందుకే ఎస్ఐ కులకర్ణి వెంటనే గ్రాండ్ హోటల్‌కు బయలుదేరాడు.

***

తన ఛాంబర్లో కూర్చుని కేడియా తన పక్కనే కూర్చుని వున్న అమ్మాయితో కులాసా కబుర్లు చెబుతున్నాడు. ఇంచుమించు అతని ఒళ్లో కూర్చుని వున్న ఆ అమ్మాయి పేరు సానియా. ఆమె అతని మాటలకు పగలబడి నవ్వుతోంది.

''ఆడవారి మాటలకు అర్థాలు వేరే అంటే ఏమిటో అనుకున్నా మొన్న రాత్రి మోనా నన్ను తన ఇంటికి రావద్దంది అంటే దానర్థం మరోలా ఊహించా. నన్ను రమ్మంటుందనుకోని ఆ ఫ్లాట్‌కు వెళ్లా కాని నే వెళ్లసరికి.....'' అతనేదో చెప్పబోయాడు. ఇంతలో ఎస్ఐ సురేష్ కులకర్ణి రావడం చూసి...'సానియా మళ్లీ కలువు' అంటూ సానియాను అక్కడ నుంచి పంపించేశాడు కేడియా.

''రండి ఎస్ఐ గారూ'' అంటూ కులకర్ణిని ఆహ్వానించాడు.

''ఈ అమ్మాయి మీకెలా తెలుసు?''అంటూ మోనా ఫోటో అందించాడు కులకర్ణి.

ఆ ఫోటో అందుకుంటూ కేడియా ''ఆ...ఆ... తెలుసు. చాలా మంచి అమ్మాయి...''

''మీకెలా తె లుసు?'' ఆశ్చర్యంతో అడిగాడు ఎస్ఐ.

ఈ అమ్మాయి మా దగ్గరే పనిచేస్తోంది.

''అదేంటి? మోనా పనిచేసేది కాల్ సెంటర్లో కాదా?''


''వినడానికి కటువుగానే వున్నా నేను చెప్పేది నిజం. ఆ అమ్మాయి పనిచేసేది కాల్‌సెంటర్లో కాదు. మోనా ఓ కాల్‌గర్ల్...''


ఆ మాట వింటూనే విస్తుపోయాడు కులకర్ణి.

''సంఘంలో గౌరవంగా బతకాలంటే రకరకాల ముసుగులు వేసుకోక తప్పదుగా. అందుకే మోనా తను కాల్ సెంటర్లో పనిచేస్తున్నాని అందరికి చెప్పుకునేది.''

''మరయితే ఆమెను హత్య చేయాల్సిన అవసరం ఎవరికుంది?''

''నాక్కూడా ఆ విషయం తలుచుకుంటే చాలా





# ముమైత్ సన్నబడుతోంది

**టా**లీవుడ్‌లో ప్రస్తుత ట్రెండ్ ప్రకారం సినిమాలో పాటలుంటే అందులో ఒకటి ఐటమ్ సాంగ్ కావల్సిందే. ఐటం సాంగ్ అయితే అందులో ముమైత్‌ఖాన్ డాన్స్ చేయాల్సిందే. ముమైత్‌కు ఉన్న డిమాండ్ ప్రస్తుతం కొంతమంది హీరోయిన్లకు కూడా లేదని వినికిడి. 'మైసమ్మ ఐ.పి.యస్'తో ఐటంగర్ల్ స్థానం నుండి హీరోయిన్ స్థానానికి ప్రమోషన్ పొందిన ముమైత్‌ఖాన్ ప్రస్తుతం వెటరన్ డైరెక్టర్ కోదండ రామిరెడ్డి దర్శకత్వంలో 'పున్నమి నాగు' సినిమాలో నటిస్తోంది. ఈ చిత్రానికి కథా రచయిత యండమూరి వీరేంద్రనాథ్. కథను చూసి ముమైత్‌ను కాక, ముమైత్‌ను చూసి కథ ఎన్నుకున్నారని మీ అనుమానం కదూ! బహుశా అది నిజమై ఉంటుంది. నాగుపాములా నడుము మెలికలు తిప్పగలిగే హీరోయిన్ తెలుగులో ఇంకెవరున్నారు. ఈ మధ్య కాస్త ఒళ్ళు చేసిన ముమైత్‌ను ఈ నాగిని పాత్రకోసం సన్నబడక తప్పదన్నారట నిర్మాతలు. అమె ప్రస్తుతం ఆ ప్రయత్నాల్లో తలమునకలై ఉంది. క్రమం తప్పకుండా వ్యాయామం, ఖచ్చితమైన డైట్ నియమాల్ని పాటిస్తోంది. 'చక్కనమ్మ చిక్కినా అందమే' అంటారు కాబట్టి మీరేం దిగులు పడనవసరం లేదు.

బాధేస్తోంది. అసలు మోనాను పర్మినెంట్‌గా నా దగ్గరే వుంచుకుందామనుకున్నాను కానీ...''

''మరో అబ్బాయితో ప్రేమాయణం కొనసాగిస్తోంది. అది మీకు నచ్చలేదు.... అందుకే....''

''లేదు...లేదు...అలాంటిదేమీ లేదు. తను నన్ను కాదంటే నేను బలవంతం చేసేవాడిని కాదు'' భయంగా అన్నాడు కేడియా.

''హత్య జరిగిన రాత్రి నువ్వు మోనా ఫ్లాట్‌కు వచ్చావని సెక్యూరిటీ గార్డు రాంసింగ్ చెప్పాడు.''

''నేను మోనా ఫ్లాట్‌కు వెళ్లిన మాట వాస్తవమే కానీ....అప్పటికే ఫ్లాట్‌లో మరెవరో వుండడం చూసి వెనక్కు తిరిగాను. అంతే నాకు తెలిసింది'' చెప్పాడు కేడియా.

''ఓకే...ఇప్పుడు వెళుతున్నా. మళ్లీ అవసరమయినప్పుడు కలుస్తా'' అంటూ అక్కడి నుంచి కదిలాడు కులకర్ణి.

* * *

మోనా హత్యకు సంబంధించిన ఫైలు తిరగేస్తున్నాడు ఎస్ఐ కులకర్ణి. హత్యకు ఉపయోగించిన కత్తిపై శోభిత్ వేలిముద్రలున్నాయి. అదే విషయం శోభిత్‌ను అడిగాడు ఎస్ఐ

''ఆ కత్తి నాదే. మొన్న మోనా పుట్టినరోజు కేక్ కట్ చేయడానికి తీసుకెళ్లా...''

''ఆ తరువాత ఏం జరిగింది?''

''మోనా ఎందుకో చాలా మూడీగా వుంది. ఏడుస్తూ వుంది. తను నాకు తగని దానినని, తనో కాల్‌గర్ల్‌నని చెప్పింది...''

''ఆ విషయం తెలియగానే క్రోధంతో మోనాను మట్టుబెట్టావు కదూ.....''

''లేదు. నేనలాంటివాడిని కాదు. ఆమె గతంతో నాకు పనిలేదు. అదే విషయం ఆమెకు స్పష్టంగా చెప్పాను. అయినా మోనా మానసికంగా బాగా కృంగిపోయి వుంది. రాత్రి ఒంటిగంట వరకూ మోనాతో బాటుగానే వున్నా. ఇంతలో నా సెల్‌కు ఎవరో ఫోన్ చేసి నా రూమ్‌లో దొంగలు పడ్డారని చెప్పడంతో నేను హడావిడిగా సీమూన్‌లో వున్న నా రూమ్‌కు బయలుదేరాను. కానీ విచిత్రం నా రూమ్‌లో అలాంటిదేమీ జరగలేదు. ఎవరో కావాలనే నన్ను మిస్ గైడ్ చేసారు. ఆ రాత్రి మోనా బాగా డిప్రెస్ అయి వుండడం వల్ల మళ్లీ మోనా ఫ్లాట్‌కి చేరుకున్నా. నే రూమ్ తలుపు తెరిచేసరికి ఆ గదిలో మంటలు వ్యాపించి వున్నాయి. ఏమయిందోనని బాల్కనీలో నుంచి చూసా. ఎవరో స్కూటీ పై వెళ్లిపోవడం కనిపించింది. ఆ అజ్ఞాత వ్యక్తిని పట్టుకోవడానికే పరుగు తీసా. ఈలోగా రాంసింగ్ నన్ను చూసి నేనే ఈ దారుణాన్ని చేసానను కొన్నాడు.'' అంటూ ఆ రాత్రి జరిగిందంతా చెప్పాడు శోభిత్.

''స్కూటీపై వెళ్లిన వ్యక్తిని చూసానన్నావు . మరోసారి చూస్తే గుర్తించగలవా?''

''అన్నట్లు చెప్పడం మరిచా. ఆ స్కూటీ నెంబరు గుర్తు పెట్టుకున్నా.'' అంటూ స్కూటీ నెంబర్ 5251 అని చెప్పాడు.

''గుడ్.... ఈ ఒక్క క్లూ చాలు...! ఆ స్కూటీ గురించి వాకబు చేసాడు ఎస్ఐ కులకర్ణి.

* * *

గ్రాండ్ హోటల్ ఛాంబర్‌లో ఉన్నాడు కేడియా. అప్పుడే అక్కడకి చేరింది సానియా.

''గుడ్ మార్నింగ్ బాస్....'' అంటూ చొరవగా కేడియా ఛెయిర్ దగ్గరగా చేరి అంది.

''చీకటి పడుతోంది. ఇప్పుడు గుడ్‌మార్నింగ్ ఏమిటి?''

'ఇప్పుడే పనిలోకి వచ్చాగా. రాగానే గుడ్ మార్నింగ్ చెప్పాలని నువ్వేగా చెప్పా'' అంది సానియా కేడియా టై సరిచేస్తూ.

''సానియా నీకెన్ని సార్లు చెప్పాను. ఆఫీసు రూమ్‌లో ఇలాంటివన్నీ నాకు నచ్చవు.'' సీరియస్‌గా చెప్పాడు కేడియా.

''ఇదే పని మోనా చేస్తే మురిసిపోయేవాడివి'' అని నిష్టూరంగా అని, 'మోనా కన్నా నాకేం తక్కువ?' అంటూ ప్రశ్నించింది.

ఇంతలో ఎస్ కులకర్ణి అక్కడకు చేరాడు. 'మిస్ సానియా.. మోనాకు నీకు పోలికే లేదు. మోనా మనసున్న మనిషి. కుటుంబ బాధ్యతల కోసం ఈ ఊబిలో దిగింది. నువ్వు తిన్నది అరక్క కాల్‌గర్ల్‌గా మారావు. ఈ కేడియాను వల్లో వేసుకోవాలని చూస్తున్నావు. కేడియాకేమో మోనా మీద ఆశ. అది నీకు ఈర్ష్య కలిగించింది. అందుకే మోనాను అడ్డు తొలగించుకోవాలనుకున్నావు. హత్య జరిగిన రాత్రి శోభిత్‌కు కాల్ చేసి అతన్ని అక్కడి నుంచి దారి మళ్లించావు. మోనాను హత్య చేసి పారిపోతుంటే మళ్లీ తిరిగొచ్చిన శోభిత్ నీ స్కూటీ చూశాడు.... ఈ సాక్ష్యాలు చాలా ఇంకా చెప్పాలా..''

ఎస్ఐ అంత వివరంగా చెబుతుంటే విస్తుపోయి వింటున్నాడు కేడియా.

తలొంచుకుంది సానియా.

శోభిత్ నిర్దోషిగా విడుదలయ్యాడు.

కేసు విచారణలో వుంది.

★